నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి





మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 28 ఏప్రిల్ 2024 పేజీలు 8

# గజ్వేల్ బీఆర్ఎస్...
# కంచుకోటకి బీటలు




- కాంగ్రెస్ లో చేరిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి
- ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్న సీనియర్ నాయకులు
- ఇప్పటికే పెద్దసంఖ్యలో కాంగ్రెస్ లో చేరిన కీలక నేతలు
- వరుసకట్టి కాంగ్రెస్ లో చేరుతున్న గులాబీ నాయకులు
- కేసీఆర్ ని కునుకు లేకుండా చేస్తున్న చేరికల పర్వం
- పార్లమెంట్ ఎన్నికల వేల బీఆర్ఎస్ కు షాకుల మీద షాకులు
- ఒకప్పుడు బీఆర్ఎస్ కంచు కోటలా ఉన్న గజ్వేల్
- ఇప్పుడు కాంగ్రెస్ కంచుకోటలా మారుతున్న వైనం
- చేరికలపై దృష్టి పెట్టిన తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ మేజర్ న్యూస్; తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సొంత నియోజకవర్గం అయిన గజ్వేల్ లో బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వాలుతున్నాయి. గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులంతా ఒక్కొక్కరుగా పార్టీని వీడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటంతో గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ నేతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అసంతృప్తితో కొందరు, స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు మరికొందరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కీలక నేతలు బీఆర్ఎస్ పార్టీని వీడుతుండటంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కంటి మీద కునుకులేకుండా చేస్తుంది. ఇప్పటికి మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, డీసీసీబీ చైర్మన్ చిట్టిదేవేందర్ రెడ్డి, వంటి మామిడి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సలీంలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా తాజాగా తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వార్డు కౌన్సిలర్ భర్త సమీర్ బీఆర్ఎస్ పార్టీని వీడి తన సొంత గూటికి కాంగ్రెస్ పార్టీలోకి చేరుకున్నారు. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేల బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. వరుసకట్టి కాంగ్రెస్ లోకి గులాబీ నాయకులు చేరుతుండటం, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికల పర్వం కొనసాగుతుండటంతో మాజీ సీఎం కేసీఆర్ కి చాలా తలనొప్పిగా మారింది. ఒకప్పుడు బీఆర్ఎస్ కంచు కోటలా ఉన్న గజ్వేల్ నియోజగవర్గం ఇప్పుడు కాంగ్రెస్ కంచుకోటలా మారుతుంది.

వివరాలు 2లో

## ఎన్నికల సిబ్బంది నియామకం పూర్తి

సాధారణ ఎన్నికల పరిశీలకుని సమక్షంలో రెండవ రాండమైజేషన్.
మైక్రో అబ్జర్వర్లకు సాధారణ పరిశీలకుని ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో శిక్షణ కార్యక్రమం.




వివరాలు 2లో

## అధికారంగా పాపను దత్తతకు అందజేసిన కలెక్టరమ్మ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ లో శనివారం రోజున జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 6 నెలల వయసు గల పాపను పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికీ చెందిన దంపతులకు జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేతుల మీదుగా అధికారికంగా దత్తతను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలోని పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకోవాలనుకుంటే సిద్దిపేటలో గల శిశు గృహ/ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని తద్వారా ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. సావిత్రి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజు, శిశు గృహ మేనేజర్ ఝాన్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వేదవల్లికి మెరుగైన చికిత్సను అందించాలి

హర్షం వ్యక్తం చేస్తున్న నేటిజనులు

ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్



వివరాలు 2లో

# గజ్వేల్ బీఆర్ఎస్... కంచుకోటకి బీటలు

మొదటిపేజీ తరువాయి...

ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు పార్టీని వీడుతుండటంతో గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు అయోమయానికి గురౌతున్నారు. పైగా వందల కోట్ల రూపాయలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెసి చూపెట్టినా, గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రస్తుతం కేసీఆర్ ఉన్నా గాని బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు ఆగడం లేదు. కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గజ్వేల్ కి రాకపోవడం, జనాల్లో తిరగకపోవడం, కార్యకర్తలు, నాయకులతో నేరుగా మాట్లాడకపోవడం, నాయకుల్లో ఉన్న అసంతృప్తి పార్టీ మారడానికి ఒక కారణమని ప్రజలు భావిస్తున్నారు.

### నియోజకవర్గంలో ఒక్కసారిగా మారిపోయిన రాజకీయ పరిస్థితులు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే గజ్వేల్ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. వలసల కారణంగా ఒకప్పుడు బీఆర్ఎస్ కంచు కోటలా ఉన్న గజ్వేల్ నియోజగవర్గం ఇప్పుడు కాంగ్రెస్ కంచుకోటలా మారుతుంది. బీఆర్ఎస్ లో పదవులు అనుభవించిన వారు సైతం ఇప్పుడు కాంగ్రెస్ లో చేరుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరిన వారు సైతం తమ సొంత గూటికి చేరుకుంటున్నారు. గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు వరుసకట్టి కాంగ్రెస్ లో చేరుతున్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో తమ సీటును కాపాడుకోవడానికి, స్వార్థ ప్రయోజనాలకు బీ ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని పలువులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. కానీ ఏ పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ సంవత్సరాల తరబడి పార్టీ కోసం కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు మాత్రం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని వ్యతిరేకిస్తున్నారు.

### చేరికలపై దృష్టి పెట్టిన తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గంలో సిద్దిపేట కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చక్రం తిప్పుతున్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తూ వ్యూహం ప్రతివ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. వీలు దొరికినప్పుడల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో తిరుగుతూ, పర్యటిస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, కార్యకర్తలు పిలిచిన శుభకార్యాలకు హాజరవుతూ ప్రతిపక్ష పార్టీలను దెబ్బకొట్టే విదంగా కార్యాచరణ రూపొందిస్తూ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపై దృష్టి సారిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుకి అత్యధిక మెజారిటీని అందించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నర్సారెడ్డి వ్యూహంతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు షాక్ తగులుతున్నాయి. అందులో భాగంగానే గజ్వేల్ నియోజకవర్గంలో నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికల పర్వం కొనసాగుతుంది. ఈ చేరికల పర్వం ఇలాగే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరగక తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలకు మోడీ వరం చట్టసభలలో 33% రాజకీయ రిజర్వేషను

## మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు.



చేగుంట: మేజర్ న్యూస్:: మహిళలకు చట్టసభలలో ప్రాతినిధ్యాన్ని కల్పించాలన్న సంకల్పంతో మోడీ 33% రాజకీయ రిజర్వేషన్లు కల్పించారని మెదక్ ఎం.పి అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. శనివారం చేగుంట మండలం వడియారం గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో జరిగిన మహిళా శక్తి సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి బంగారు శృతి, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి దశరథ లక్ష్మిలతో పాటు పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా నిరాదరణకు గురైన మహిళా రాజకీయ రిజర్వేషన్ బిల్లుకు మోడీ ప్రభుత్వం విముక్తి కల్పించిందని, దాంతో చట్టసభలలో మహిళా ప్రాతినిధ్యం పెరగనుందని అన్నారు. రాష్ట్ర, కేంద్ర చట్టసభలలో



ఉండే సభ్యులలో వంద లో 33 మంది మహిళా ప్రజాప్రతినిధులు ఉండనున్నారని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ అసెంబ్లీలో 50 మందికి పైగా మహిళా ప్రజాప్రతినిధులు ఉంటారని తెలిపారు. అదేవిధంగా పార్లమెంటులో 179 మంది మహిళా ప్రజాప్రతినిధులు ఉంటారని సగర్వంగా తెలిపారు. దేశంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్ల అవినీతి, ఎక్కడో ఒకచోట బాంబు పేలుళ్లతో ఉండేదని, మోదీ వచ్చిన తర్వాత భారతదేశం ప్రపంచానికి శాంతి దూతగా నిలిచి, దేశం ఉన్నత స్థితిలో నిలిచిందన్నారు. ఆరు దశాబ్దాలలో కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధిని భారతీయ జనతా పార్టీ కేవలం 10 సంవత్సరాలలో మోడీ పాలనలో ప్రపంచంలో ఐదవ ఆర్థిక వ్యవస్థ గా భారతదేశం నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత అమలు చేయక ప్రజలను మోసగిస్తున్నాడని దుయ్యబట్టారు. అధికారంలోకి రాగానే మహిళలకు 4 వేల రూపాయలు పెన్షన్, మహాలక్ష్మి పథకం ద్వారా 2500, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ పోయిందో మహిళలే తెలిపాలని అన్నారు. అదేవిధంగా 15 వేల రైతు బంధు అటకెక్కినట్టేనా అని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలు ఆడడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కే .సీ.ఆర్ ను మించిపోయాడని పేర్కొన్నారు. మహిళలు భావితరాల గురించి ఆలోచించాల్సిన అవసరముందన్నారు. ఓట్లను కొనుగోలు చేసేందుకు బి ఆర్ ఎస్ ,కాంగ్రెసు పార్టీలు సిద్ధంగా ఉన్నాయని, డబ్బులు తీసుకున్న, ఓటు మాత్రం కమలం పువ్వు గుర్తు కే వేయాలన్నారు. దేశంలో అనాదిగా ఉన్న అనేక సమస్యలను కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం పరిష్కరించిన విషయాన్ని గ్రహించాలన్నారు ఇక బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ పదవి చేపట్టి రెండున్నర ఏళ్లు గడుస్తున్న ఏ ఊరికి ,ఏ నియోజకవర్గానికి వచ్చింది లేదని, ఆయన ఎవరో కూడా ప్రజలకు తెలియదన్నారు. సిద్దిపేట కలెక్టర్ గా గత ప్రభుత్వంలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలను గుర్తు చేసుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు ఎంతో ఖర్చు చేస్తామని, ఏదేదో చేస్తామని వాగ్దానాలు చేసి మోసగిస్తారని, అప్రమత్తంగా ఉండాలని మహిళలకు పిలుపునిచ్చారు. ప్రతి మహిళ ఝాన్సీ రాణిలా ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిని చేరి కమలం పువ్వు గుర్తుకు ఓటేయించాలన్నారు. మహిళా చైతన్యంతోనే సమాజంలో పూర్తి మార్పు సంభవిస్తుందన్న నానుడిని మీరే నిజం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల మహిళా మోర్చా అధ్యక్షురాలు వీణ, ఉమా సురేష్ రెడ్డి ,మాధురి, చేగుంట మండల మహిళా అధ్యక్షురాలు లావణ్య, బిజెపి నాయకురాల్లు కర్ణ శోభారాణి, నార్సింగి మండల మహిళా అధ్యక్షురాలు సుతారి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది నియామకం పూర్తి

మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మే 13న జరగనున్న జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి సిబ్బంది నియామకం పూర్తయినట్లు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు గోపాల్ జి తివారి సమక్షంలో కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో సమావేశం మందిరంలో, సిబ్బంది రెండవ రాండమైజేషన్ కార్యక్రమం పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ అధికారి ,సహాయ పోలింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్ల నియామకం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు విధులు నిర్వర్తిస్తున్న నియోజకవర్గం, పోలింగ్ విధుల కోసం ఎంపిక చేసిన నియోజకవర్గం స్థానికతలను సాధారణ ఎన్నికల పరిశీలకునికి ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని నోడల్ అధికారులకు, ఈ సందర్భంగా వీడియో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారులతో రెండవ రాండమైజేషన్ పై చర్చి చర్చించారు. నియామకం పూర్తయిన మైక్రో అబ్జర్వర్ లకు త్వరలో జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు గోపాల్ జి తివారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలకు ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని సంగారెడ్డి పటాన్చెరు ఆందోల్ నారాయణఖేడ్ నియోజకవర్గం పూర్తి చేసినట్లు వీరికి నియమించిన అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏ ఆర్ ఓ లు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి , డి ఆర్ ఓ పద్మజా రాణి , ట్రై నీ కలెక్టర్ మనోజ్ , డి ఈ ఓ వెంకటేశ్వర్లు , వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్ , కలెక్టరేట్ ఏ ఓ పరమేష్ , డి ఐ ఓ విద్యాసాగర్ , రమేష్ సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# వేదవల్లికి మెరుగైన చికిత్సను అందించాలి.

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్

## హర్షం వ్యక్తం చేస్తున్న నేటిజనులు



అందోల్ మేజర్ న్యూస్ : 'ఈ చిట్టి తల్లి కి కష్టం మొచ్చింది' అనే కథనానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. శనివారం సంబంధిత వైద్యులకు తక్షణమే ఆ చిట్టి తల్లికి వైద్యం అందించాలని సూచించారు.

హైదరాబాద్ లోని ఎల్బీనగర్ లో ఉంటున్న ఎ. రఘు, మంజుల దంపతుల కుమార్తె వేదవల్లి అరుదైన క్యాన్సర్ తో పోరాడుతున్నారని పత్రిక లో వచ్చిన కథనంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ తక్షణం స్పందించారు. చిన్నారి వేదవల్లి కి వచ్చిన అరుదైన క్యాన్సర్ నివారణకు మెరుగైన చికిత్స ను అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. మంత్రి గారి సూచనల మేరకు చిన్నారి వేదవల్లి తల్లిదండ్రులను ఎమ్ ఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు సంప్రదించారు. మెరుగైన చికిత్స ను ప్రభుత్వం తరుపున ఉచితంగా అందిస్తామని భరోసా ను ఇచ్చారు. క్యాన్సర్ బారిన పడిన చిన్నారి వేదవల్లి కి ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య చికిత్స ను ఉచితంగా అందించేందుకు అండగా నిలిచారు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కు నేటిజెన్లు హర్షం వ్యక్తం చేశారు.

# మోసం చేసిన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు ఓటుతోనే గుణపాఠం చెప్పాలి

## మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మదు

- బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు.....
- కాంగ్రెస్ కండువా కప్పుకున్న మిరుదొడ్డి ఎంపీపీ గజ్జెల సాయిలు.
- యువత ఆలోచించి ఓటు వేయాలి....
- మెదక్ ప్రాంత యువతకు ఉపాధి కల్పిస్తా....
- ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేలా నిర్వహిస్తా...





మిరుదొడ్డి/ అక్బర్ పేట - భూనీ పల్లి, మేజర్ న్యూస్ : జరుగబోయే లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున కాంగ్రెస్ అభ్యర్థి నీలం మదు , నియోజక వర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం తో కలిసి దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని మిరుదొడ్డి, అక్బర్ పేట - భూనీపల్లి మండలాలలో రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం కార్నింగ్ సమావేశాలలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో పాలుపంచుకుంటున్న యువత ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు.దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి రాష్ట్రంలో నీ బిఆర్ఎస్ పార్టీలకు వ్యతిరేకంగా ఓటు వేసి గుణపాఠం చెప్పాలనీ పిలుపునిచ్చారు.లక్షలలో ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలి ఓట్లు దండుకున్నారని మండిపడ్డారు.పేదలకు భూములు ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగిస్తూ నాలుగు నెలల్లోనే ఐదు గ్యారెంటీలు అమలు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జెల సాయిలు, పీ ఏ సి ఎస్ చైర్మన్ లింగాల రాజలింగా రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని వివిధమండలాలనుండి

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక లోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యలయం లో శనివారం రోజున దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని అక్బర్పేట భుంపల్లి మండలం బేగంపేట గ్రామ సర్పంచ్ అనసూయ -ప్రతాప్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్. సమక్షంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున దుబ్బాక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయములో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారు ఆత్మ కమిటీ డైరెక్టర్ కడవెర్గు రమేష్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు స్వామి, కోపరేటివ్ మాజీ డైరెక్టర్ ఉప సర్పంచ్ కడవెరుగు జగన్, మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్, జిల్లా కార్యదర్శి రవీందర్, వార్డు మెంబర్లు ఉద్దేమరి రవి, కాపర్ల నర్సింలు, దొంతరమైన స్వామి, బాలకృష్ణ బిక్షపతి గౌడ్, ఎరుకల మైసయ్య, కడవెర్గు నగేష్, జి.శంకర్, యాదగిరి మిరుదొడ్డి మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీ నేతలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మిరుదొడ్డి ఎంపీపీ గజ్జల సాయిలు, పిఎసిఎస్ చైర్మన్ రాజలింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్మల చెంద్రం కోపరేటివ్ డైరెక్టర్లు అల్వాల నాగులు రవి, నరసింహులు, పుట్టలయ్య, మంగలి నరసింహులు, యాదయ్యలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మిరుదొడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో వీరంతా పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకోగా వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మిరుదొడ్డి మండలం మల్లుపల్లిగ్రామం నుంచి కళా నరసింహులు, పాలమాకుల ఎల్లయ్య, ఎన్ ఉషయ్య, పాలమాకుల మల్లేశం, యాదగిరిలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మీ నగర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆ గుర్రం తిరుపతిరెడ్డి, రఘురాం బుచ్చిరెడ్డి, బాల్ రెడ్డి, రాజయ్య, లింగం, రాములు పార్టీలో చేరారు, అల్వాల గ్రామం నుంచి కిష్టయ్య నరసింహులు సిరియాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరందరికీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# నేడే రాయికోడ్‌కు మంత్రి దామోదర్ రాజనర్సింహ రాకా



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ కు ఆదివారం నాడు రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రానునట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నరసింహులు ఒక ప్రకటన తెలిపారు ఆదివారం రోజున సాయంత్రం 4:గంటలకు రాయికోడ్ గ్రామంలో శ్రీ వీరభద్రేశ్వర జాతరమహోత్సవం కార్యక్రమానికి హాజరు కావడం జరుగుతుందని తెలిపారు కావున కాంగ్రెస్ పార్టీ సభ్యులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ, అధ్యక్షులు, యువత మరియు నాయకులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు కోరారు

# మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు చేయడం ఖాయం

## జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో 400కు పైగా స్థానాలు గెలుచుకొని మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన 50 మంది కి పైగా యువకులు బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు.. దేశవ్యాప్తంగా యువకులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు అన్నారు.. గ్రామాలలో బిజెపి కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మూడోసారి కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని వివరించాలన్నారు.. జహీరాబాద్ ఎంపీగా తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు.. ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ లు అశోక్ సూర్య ప్రకాష్ శ్రీశైలం.. శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ గంగారెడ్డి.. చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన రోషి రెడ్డి కృష్ణారెడ్డి గంగయ్య దుర్గేష్. దావీద్ శివకుమార్ జాడు రమేష్ లక్ష్మణ్ శ్రీనివాస్ రమేష్ వెంకటేష్ భాస్కర్లతో పాటు పలువురి యువకులు అధిక సంఖ్యలో బిజెపిలో చేరారు.

# కూచారంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



తూప్రాన్ :మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం పూలమాలవేసి, ఘనంగా ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ 23 సంవత్సరాల క్రితం గౌరవ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా గత పది సంవత్సరాల్లో బంగారు తెలంగాణ దిశగా అహిర్నశలు క్రృషి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధి పథంలో నిలుపుకున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే చెందిందని తెలియజేశారు. వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గారి గెలుపు కోసం కృషి చేస్తామని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్ర హక్కులు కాపాడటం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నేరవేర్చేలా వారిపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దుల కిష్టారెడ్డి, నాయకులు అనంతారం వీరేష్ గౌడ్, నాయిని నందు గౌడ్, అర్కల రమేష్ ముదిరాజ్, మొద్దు ప్రేమ్, అనంతారం నరేష్ గౌడ్, వంగాల మధు గౌడ్, యాడారం బిక్షపతి, వంగాల రవి, వంగాల శ్రీను, చింపుల మురళి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలి... సిపిఎం నాయకులు రాళ్ల బండి శశిధర్

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని నర్సాయపల్లి, గాగిలాపూర్ గ్రామాల్లో సిపిఎం పార్టీ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని శనివారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ ప్రశ్నించే గొంతుకైన సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలన్నారు. బిజెపి పాలనలో దేశంలో నిరుద్యోగం ఆకలి పేదరికం పెరిగిపోయిందని పేద ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ ప్రజాస్వామిక లౌకిక విలువలను పాత్ర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి ప్రజల ఐక్యతను విఘాతం కలిగించే విధంగా బిజెపి పార్టీ వ్యవహరిస్తుందని ఇలాంటి మతోన్మాద అవకాశవాద పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. అనునిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం



పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి పార్లమెంటుకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, మండల కమిటీ సభ్యులు నారదాసు కనకయ్య, బేజాడి మల్లారెడ్డి, ప్రశాంత్, ఇట్టమైన కనకయ్య, రాములు, మల్లయ్య, రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 11 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం (పి డి ఎస్ రైస్) ఆటోలో తీసుకొని వెళుతున్న...

### డంపు చేసిన వాటిని పట్టుకున్న సిద్దిపేట టాస్ఫోర్స్ భూంపల్లి పోలీసులు

దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని అక్బర్ పేట భుంపల్లి భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామ శివారులో ఇరువురు గ్రామస్తులు మహమ్మద్ రహిమాన్, మహంకాళి బాలకృష్ణ ఇద్దరు కలిసి ఆటోలో 7 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం తరలించుచుండగా పట్టుకొని విచారించగా వీరారెడ్డిపల్లి షాపులో ఉన్న 4 క్వింటాళ్ల అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం డంపు చేసి పెట్టినారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది భూంపల్లి పోలీసులు పట్టుకున్నారు. భూంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్



అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## రెడ్డి పంక్షన్ హాల్లో ఈ నెల 29న భాజపా రైతు సమ్మేళనం

దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పట్టణ కేంద్రంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్తు తిరుమల రెడ్డి,లు కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి పంక్షన్ హాల్లో ఈ నెల సోమవారం 29న భాజపా రైతు సమ్మేళనం జరిగే కార్యక్రమంకు రైతు కిసాన్ నాయకులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం హాజరు కావాలని కోరుతున్నామన్నారు.మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంకు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి హాజరువుతున్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్తు తిరుమల



రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరకాల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు రావుల రాజిరెడ్డి,పలువురు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కోహెడ మేజర్ న్యూస్ :మండలంలోని తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఇట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ఇట్టిరెడ్డి కిష్టారెడ్డి ఇటీవల మృతి చెందగా శనివారం ఆయన కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి, వైస్ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల మహేందర్, కొక్కుల సురేష్, పొన్నాల లక్ష్మణ్, గవ్వ వంశీధర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, నాయకులు సంది శ్రీనివాస్‌రెడ్డి, మెతుకు లింగారెడ్డి, వట్టిపల్లి మాధవరెడ్డి, జాలిగాం ఎల్లయ్య, దయ్యాల రాజు, ఎండీ చాంద్, సిరిగిరి సంజీవరెడ్డి, పోలవేని కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల తనిఖీల్లో నగదు స్వాధీనం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం నుండి మద్దూర్ ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ హలీ తమ సిబ్బందితో కలిసి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ మాట్లాడుతూ శుక్రవారం, శనివారం రెండు రోజులుగా మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఎలాంటి ఆధారాలు లేకుండా శుక్రవారం చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన పోలేబోయిన సత్యనారాయణ వద్ద ఒక లక్ష ఒక వెయ్యి 20 రూపాయల నగదు, శనివారం రోజు నర్మెట్ట మండలంలోని మచ్చుపాడు గ్రామానికి చెందిన బానోత్ నవీన్ వద్ద 74,740 రూపాయల నగదు ఎలాంటి ఆధారాలు లేకుండా ఉండడంతో మొత్తం 1,75,760 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ యొక్క నగదు రూపాయలను తదుపరి చర్యల నిమిత్తం గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జిల్లా జగదీశ్వర్, హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, కానిస్టేబుల్ క్రాంతి కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న

### వాహనం, మద్యం పట్టివేత



మేజర్ న్యూస్,నంగునూర్:- సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వాహనం, మద్యం పట్టుకున్నట్లు రాజగోపాల్ పేట ఎస్సై యు.భాస్కర్ రెడ్డి తెలిపారు. 27న ఉదయం మూడు గంటలకు సిద్దిపేట - హుస్నాబాద్ జాతీయ రహదారిపై నంగునూరు మండలం ముంద్రాయి స్టేజ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా డీసీఎం ఖీఖి 36ఖీ 6861 లో దాని డ్రైవర్ కుమార్ 144 (12 క్వాటన్స్) బీర్లను అక్రమంగా సంగారెడ్డి నుండి హుస్నాబాద్ కు తరలిస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. మద్యాన్ని, వాహనాన్ని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ తరలించినట్లు చెప్పారు. 93.6 లీటర్ల బీర్ల విలువ రూ. 23,400 లు ఉంటుందని చెప్పారు.కేసు నమోదు చేశామని తెలిపారు.

## దుర్గామాత ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో

### పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ రావు

మేజర్ న్యూస్,నంగునూర్:- నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామం లోని శ్రీ దుర్గాదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ సిల్వేరి కృష్ణ ఆధ్వర్యంలో ఆలయ పూజారి నవీన్ చార్యులు హరీష్ రావు కు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేష్ గౌడ్, కృష్ణారెడ్డి, నాగేందర్, ఆలయ కమిటీ సలహాదారులు గుర్రం నారాయణ, జగ్గని బాబు, సంద యాదగిరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బీఆర్ఎస్ పార్టీ 24 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీ లు షేరీ సుభాష్ రెడ్డి,యాదవ రెడ్డి,పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శమన్నరు ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేశాం తెలిపారు.. కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసింది అన్నారు.. రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కేసిఆర్ నాయకత్వంలోనే అన్ని రంగాల్లో రాష్ట్రం దూసుకెళ్లింది అన్నారు. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించి ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ నిలిచింది అన్నారు. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా పార్టీ విస్తరించింది స్పష్టం చేశారు... ఉద్యమ సమయంలో కించపరిచిన. మేము ఏనాడు కుంగిపోలేదు అన్నారు.అధికారం కోల్పోయిన ఇప్పుడూ అదే ధైర్యంతో ముందుకు వెళుతం అన్నారు. బీఆర్ఎస్ జెండా మోసుతున్న కార్యకర్తలకు పాధాభివందనం అన్నారు. అమరవీరుల త్యాగం మరువలేనిది. వారి ఆకాంక్షల సాధనే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకెళ్తుంది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మెదక్, హవేళి ఘనపూర్, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి పట్లోరి.రాజు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎం లావణ్య రెడ్డి, ,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , కౌన్సిలర్లు కృష్ణ రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, జయరాజ్, కిషోర్, బట్టి లలిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు కృష్ణ గౌడ్,సోములు,కిష్టయ్య, కిషన్,మాయ,మల్లేశం, చంద్రకళ రవి,శ్రీకాంత్, జుబేర్,శంకర్, బాలరాజు, గట్టేష్, నగేష్,శ్రీనివాస్, జగదీష్, కిరణ్,మండలాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి నీలం మధుకు వేయండి

**సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని ఆరూరు కోణాపూర్ నాగులపల్లి గ్రామాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీల మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలమదుకు వేయాలని కోరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ని తప్ప ప్రజలు వేరే ఏ పార్టీని కూడా నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసమై అనేక పథకాలను ముందు ముందు గా చేపట్టబోతుందన్నారు కాబట్టి ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ఆశిర్ రెడ్డి కోనాపూర్ మాజీ సర్పంచ్ నాయి కోటి మధు బీసీ సంఘం మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మే 1, 2,7,8 తేదీలలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు.
## ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ప్రతి ఒక్కరూ శిక్షణ హాజరు కావాల్సిందే.

# ఈనెల 28 న ఈవీఎంల పై శిక్షణ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం నియమితులైన పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులు , ఇతర ఎన్నికల సిబ్బందికి మే నెల ఒకటి ,రెండు తేదీలలో, మే నెల 7 ,8 తేదీలలో వారికి కేటాయించబడ్డ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాలు రెండు విడుత లలో ఏర్పాటు చేయనున్నట్లు శనివారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడ్డ ఉద్యోగులందరూ విధిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడ్డ ఉద్యోగులందరూ శిక్షణ కార్యక్రమం కోసం స్థానికంగా అందుబాటులో ఉండాలన్నారు ఉండాలని ఆదేశించారు. శిక్షణకు హాజరు కానీ ఉద్యోగులకు కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆదివారం 28న సంగారెడ్డి లోని పీఎస్ఆర్ గార్డెన్లో ఈవీఎంల కమిషనింగ్ పై ఉదయం ఏడు గంటలకు ఏఆర్వోలు ఆర్వోలు సెక్టోరియల్ అధికారులకు ఏఎల్ఎంటి లకు , ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పై సూచించిన అధికారులందరూ హాజరు కావాలన్నారు. శిక్షణ కు హాజరైన సిబ్బంది హాజరు తీసుకోవడానికి ఒక ప్రత్యేక సిబ్బందిని ఏఆర్వోలు




నియమించాలని, శిక్షణకు అవసరమైన సామాగ్రిని సైతం సిద్ధం చేసుకోవాలని సైతం సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

# సభ సక్సెస్ స్పూర్తిని కొనసాగించాలి

- పూజల హరికృష్ణను అభినందించిన దీపాదాస్ మున్షి..
- సిద్దిపేటలో దీపాదాస్ మున్షిని సన్మానించిన సిద్ధిపేట నియోజకవర్గ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో ఈ నెల 26 న జరిగిన రోడ్ షో. సభ సక్సెస్ అయిందని అదే స్పూర్తినీ కొనసాగించాలని తెలంగాణ ఇన్చార్జి దీపాదాస్ మున్షి సూచించినట్లు సిద్ధిపేట నియోజకవర్గ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్లా వెళ్తున్న దీపాదాస్ మున్షి సిద్ధిపేటలోని హరిత హోటల్ లో శనివారం రోజున కాసేపు ఆగారు. దీంతో సిద్ధిపేట నియోజకవర్గ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 5 గ్యారంటీలను అమలుచేసిన దానిపై ప్రజలకు వివరించాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఆగష్టు15న రుణమాఫీ అమలు చేస్తామని రైతులకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి తప్పేట శంకర్ నాయిని నర్సింహారెడ్డి పూజల గోపికృష్ణ గయాజుద్దీన్ రాషద్ మున్నా సాయి ప్రతాప్ హర్షద్ సాంబ దాస్ అంజయ్య అనిల్ తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారీ నగదును సీజ్ చేసిన పోలీసులు



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం శనివారం రోజున మండల పరిధిలోని చెప్యాల చౌరస్తాలో స్థానిక ఎస్సై పరశురాం అధ్వర్యంలో నిర్వహించిన వాహనాల తనిఖీలలో 54,800 రూపాయలు మానెగల్ల రాజు తండ్రి సత్తయ్య గ్రామం నర్సంపేట మండల దౌల్తాబాద్, 2,04,600 బొమ్మ బీరప్ప తండ్రి నర్సయ్య, మర్కుక్ గ్రామం,మండలం,92,900 పుర్ర యాదగిరి, గ్రామం మల్లేశం పల్లి, దౌల్తాబాద్ మండలం గ్రామాల వారి నుండి 3,52,300 మొత్తం అమౌంట్ సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 వేల కంటే ఎక్కువ అమౌంట్ ఉంటే సరియైన ఆదారాలు ఉండాలని అన్నారు.

# 28వరకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పాలిటెక్నిక్ విద్యను అభ్యసించేనీదుకు ఆసక్తిగల విద్యార్థులు పాలిసెట్ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 28వ తేదీ వరకు గడవునీదాని సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు మే24వ తేదీన అర్హత పరీక్షను నిర్వహింస్తారని పరీక్షకు దరఖాస్తు రుసునీ. ఎస్సీ . ఎస్టి లకు రూ.250. ఇతరులకు రూ.500చెల్లించి దరఖాస్తు చేసుకోవల్లన్నారు

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

- వెంకట్రాంరెడ్డి గెలుపు మెదక్ అభివృద్ధికి మలుపు
- బిఆర్ఎస్ గెలిచే మొదటి సీటు మెదక్
- గడపగడపకు కాంగ్రెస్ వైఫల్యాలను వివరించండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- గులాబీ మయంగా గడ్డపోతారం
- తరలివచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు



జిన్నారం మేజర్ న్యూస్:అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా వైఫల్యం చెందిందని పార్లమెంటు ఎన్నికల్లో గెలిపిస్తేనే హామీలు అమలవుతాయని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించడం మరోసారి ప్రజలను మోసగించేందుకేనని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. శనివారం జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన జిన్నారం, గుమ్మడిదల, బొల్లారం మెదక్ పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లపాటు ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని.. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడంతో పాటు సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ఢిల్లీకి గులాం గిరి చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం అత్యంత ఆవశ్యకమని అన్నారు. సమర్థుడు, పరిపాలన ధక్షుడు, ఉమ్మడి జిల్లా పై సమగ్ర అవగాహన కలిగిన వెంకటరామిరెడ్డిని గెలిపిస్తే మెదక్ అభివృద్ధికి నిరంతరం పాటు పడతారని తెలిపారు. పదేళ్ల కాలంలో ప్రతిపక్ష పార్టీలను ఏ విషయంలోనూ ఇబ్బంది పెట్టలేదని.. ఇందుకు పూర్తి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ గత ఐదు నెలల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగడంతో పాటు అక్రమంగా కేసులు నమోదు చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అధికారం ఎవరికి శాశ్వతం కాదని.. ఇది కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యకర్తలే వెన్నుముకగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ.. ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే 13 రోజులపాటు బూత్ స్థాయి నుండి ప్రచారం వేగవంతంగా జరగాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు రాజేష్,వి.హనుమంత్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిబద్ధతతో నిర్వహించాలి

**ఏ ఆర్ ఓ లు , నోడల్ అధికారులు , సెక్టార్ అధికారులతో సమీక్ష -ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి**




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ పార్లమెంటు నియోజకవర్గనీ లో సంగారెడ్డి , పటాన్ చెరు సెగ్ మెంట్ లలో ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని ఏ ఆర్ ఓ/రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని మెదక్ జిల్లాకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి శనివారం సంగారెడ్డి రెవిన్యూ డివిజినల్ అధికారి కార్యాలయములో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని సంగారెడ్డి ,పఠాన్ చెర్వు సెగ్ మెంట్ అధికారులు , సెక్టార్ అధికారులు ,నోడల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. పోలీస్ కమిషనర్ రూపేష్ , సంగారెడ్డి రెవిన్యూ డివిజినల్ అధికారి వసంతకుమారి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల నియమావళి అమలు, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి సహాయ రిటర్నింగ్ అధికారి, మాధురి, అబ్జర్వర్ కి వివరించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోసంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి ,పఠాన్ చెర్వు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, సంగారెడ్డి నియోజకవర్గంలో 249775, పఠాన్ చెర్వు నియోజకవర్గంలో 413 983, మొత్తం 663758 మంది ఓటర్లు నమోదయ్యారని తెలిపారు . రెండు నియోజక వర్గాలలో 692 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని ఆమె అన్నారు.ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన టీం లు క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన చేయాలనీ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి ఆదేశించారు . ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు, ఎక్సయిజ్ శాఖల సమన్వయంతో లిక్కర్ ను కంట్రోల్ చేయాలనీ నిఘా కట్టుదిట్టం చేయాలనీ అన్నారు . ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహించాలని అన్నారు .ఎస్ పి రూపేష్ మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని పరిశీలకుల దృష్టికి తెచ్చారు. ఓటర్లను ప్రలోభపర్చే చర్యలను నిరోధించేందుకు వీలుగా జిల్లా సరిహద్దులలో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, నెలకొల్పి నిరంతరం తనిఖీలు జరిపిస్తున్నామని, ఇవే కాకుండా జిల్లా అంతటా డైనమిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వివరించారు. సరిహద్దు ప్రాంతం నుండి అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువులు రాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నియమిస్తున్నామని, సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని అన్నారు. సమీక్ష అనంతరం కలెక్టరేట్ కార్యాలయాన్ని సందర్శించారు సాధారణ ఎన్నికల పరిశీలకునికి క్రాంతి వల్లూరు, సాదరంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛము అందచేశారు . కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఏం సి ఏం సి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు . మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ కంట్రోల్ రూమ్ ఆయన పరిశీలించారు . ఎంసీఎంసీ అనుమతి లేకుండా పత్రికల్లో, టీవీ ఛానల్లో రాజకీయ పార్టీలు ప్రకటనలు వేయరాదని తెలిపారు. ట్విట్టర్, ఫేస్బుక్, బల్క్ మెసేజెస్ లను పరిశీలించాలని, దిన పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే అడ్వర్టైజ్మెంట్లను గుర్తించి ఎక్స్పెండిచర్ నమోదు చేయాలని తెలిపారు. అంతకు ముందు సంగారెడ్డి మండలం లోని ఇస్మాయిల్ ఖాన్ పేట్ గ్రామంలో 4 పోలింగ్ కేంద్రాలను దాశివపేట మునిసిపాలిటీ కేంద్రం లోని సదాశివ్ పేట్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు . కేంద్రంలో పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు . కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో ఎస్ ఎస్ టి టీమ్ ను సందర్శిచారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, లోకల్ పోలీసులు తనిఖీలు పెంచాలని వారికీ ఆయన తగిన చూచనలు సలహాలు అందించారు. ఈ సమీక్షలో మెదక్ జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి , డి డి సోషల్ వెల్ ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి , ఈడి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి , తహసీల్దార్ దేవదాస్ ,సెక్టార్ అధికారులు , అకౌంటింగ్ టీం అధికారులు , ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ మండలంలోని చాప్ట(ఐ) గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మీ సొంత గ్రామంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఒక సబ్ స్టేషన్ నిర్మించాను బసవ మండపం నిర్మించాను నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీ ఊరిలో రోజు తాగడానికి మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించాను ఈరోజు మీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ సొంత ఊర్లోనే తాగడానికి నీరు లేవని ఒక ఆడపిల్ల నా ముందుగానే నిలబడి చెబుతుంది ఈ ఒక్కటి చాలు మీ కాంగ్రెస్ పార్టీ చేసుకున్న పనులకు నిదర్శనం ఇంతకుముందు ఇదే సురేష్ శెట్కర్ ఒకసారి ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీ గా ఉన్నప్పుడు కూడా మీ గ్రామానికి ఏం చేయలేదు ఇప్పుడు గెలిచినా కూడా ఏం చేయడు అని ప్రజలకు తెలియజేశారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలో నియమించిన ఉద్యోగాలు మేము ఇచ్చామని చెప్పుకుంటున్నారు మీరు ఉద్యోగాలు ఇచ్చి ఉంటే ఎప్పుడు నోటిఫికేషన్ వేశారు ఎప్పుడు పరీక్ష పెట్టారో చెప్పలేని కోరారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎవరికైనా వస్తే రైతు రుణమాఫీ అయిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి కాని వారు మా కారు గుర్తుకు ఓటెయ్యండి, 2500 మహిళలకు వచ్చినవారు కాంగ్రెస్కు ఓటెయ్యండి రానీ వారు మా కారు గుర్తుకు ఓటు వేయండి, 4000 పింఛన్ వచ్చినవారు కాంగ్రెస్కు ఓటు వేయండి రానీ మా కారు గుర్తుకు ఓటు వేయండి అని చెప్పారు ఎంపీ ఎలక్షన్లో ఓటు వేస్తే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఆధార్ కార్డు ఫోటోలు అడుగుతున్నారు వీరు ఇచ్చేడిది ఉంటే మొన్న ప్రజాపాలన దరఖాస్తులలో అన్ని ఇచ్చాము కదా అందులో నుంచి ఇవ్వచ్చు కదా అని ప్రశ్నించారు. మీరు ఏది ఇచ్చేది లేదు పోయేది లేదు ఎన్నికల కొరకు అని ప్రలోభాలు పెడుతున్నారని ప్రజలకు తెలిపారు

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేశ్ మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ సంగాప్ప గ్రామ నాయకులు రవికుమార్ మొగులప్ప వినోద్ అనిల్ బిఆర్ఎస్ పార్టీ యువకులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే





నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ గ్రామంలో శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం దర్శించుకుని పూజలు చేసి హారతి తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారికి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర ముదిరాజ్ యువ నాయకులు కాలె రాజు భక్తులు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఐ.ఎస్.పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు నిందితులు చైన్ స్నాచింగ్‌కు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరిని కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సౌత్ –ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్ పోలీసులు పట్టుకుని వారివద్దనుంచి సుమారు రెండు లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు,ఇన్‌స్పెక్టర్ డి. వెంట్‌రెడ్డి,ఎస్.ఐ.లు కవిఉద్దీన్,పి. సాయిరామ్,పి.సి.లు శ్రీకాంత్,అభిషేక్,ఆర్.విజయ్ రాజ్ యాదవ్ ,గులాం చంద్ పాష తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ సీనియర్ జర్నలిస్టుల సమావేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీ జర్నలిస్టులందరినీ కు తాటిపైకి తీసుకువచ్చేందుకు చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని సీనియర్ జర్నలిస్టు మేడం మధుసూదన్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ లోనీ సీనియర్ జర్నలిస్టు శ్రీశైలం వారి కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు తెలంగాణ బీసీ సీనియర్ జర్నలిస్టుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంలో మేడం మధు సిల్వేరి శ్రీశైలం, నాగ పరిమళ, ఉప్పు సత్యనారాయణ, తెల్ల హరికృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు, ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం మే 4వ తేదీన జరగబోయే బీసీ జర్నలిస్టుల ముఖ్య సమావేశ కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు, సమావేశాన్ని ఎక్కడ నిర్వహించాలనే అంశంపై చర్చి జరిపారు. ఈ సమావేశానికి ఎంతోమంది హాజరు అవుతారని విషయంపై చర్చించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### -చేవెళ్లలో గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయం -బండారు ఆగిరెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస (ఏప్రిల్ 27) ఃకాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా మండలం చన్‌వెల్లి, ఇక్కారెడ్డిగూడ ప్రచారం చేపట్టి చేతి గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజాసమస్యలను పరిస్కరిస్తూ ఆపదలో ఉన్నవారికి నేను ఉన్నానని భరోసా ఇచ్చే ప్రజానేత రంజిత్‌రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల అభివృద్ధి రంజిత్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రంజిత్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 6గ్యారంటి పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పెంటయ్యగౌడ్, మండల కార్యదర్శి గోపాల్‌యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, మున్నూర్ జనార్థన్ తదితరులు ఉన్నారు.

## పాలీసెట్–2024 ప్రవేశ పరీక్షకు అనూహ్య స్పందన–ఫీజు చెల్లింపునకు గడువు పెంపు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజినీరింగ్,నాన్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్,వె టర్నరీ, ఫిషరీస్ తదితర డిప్లోమా కోర్సుల్లో 2024–25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకోసం నిర్వహించే పాలీసెట్–2024ప్రవేశ పరీఓకు దరఖాస్తు చేసుకోడానికి ఈనెల 28వరకు గడువును పొడిగించడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కో–ఆర్డినేటర్,ప్రభుత్వ పాలిటెక్నిక్ మాసబ్‌ట్యాంక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. రాజేశ్వరిదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన పదవ తరగతి పరీక్ష రాసిన,పాసైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో గడువు లోపల దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. రూ. 100/–ఆలస్యంగా రుసుముతో ఈనెల 30వ తేదివరకు,రూ. 300/–ఆలస్య రుసుంతో మే,నెల 20వ తేదిన వరకు దరఖాస్తు చేసుకోడానికి తగిన అవకాశం కల్పించినట్లు ఆమె తెలిపారు. సత్వర ఉపాధికోసం,స్వయం ఉపాధికోసం,బి.టెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం కోసం పాలిటెక్నిక్ విద్య,అత్యంత ఉపయోగమైనదని,పాలీసెట్–2024కు సంబంధించిన పూర్తి వివరాలకు తమ వెబ్ సైట్‌ను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రాజేశ్వరిదేవి కోరారు.

## మొఘల్‌పురా డివిజన్‌లో ఓపెన్ టాప్ జీవ్‌లో ఏన్నికల ప్రచారం నిర్వహించిన బి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃబి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత శనివారం మొఘల్‌పురా డివిజన్‌లోని శ్రీజగదాంబ దేవాలయంనుంచి ప్రారంభించి,అక్కడినుంచి పలు బస్తీల్లో ఓపెన్ టాప్ జీప్‌లో పర్యటించి, ఓటర్లకు అభివాదం చేస్తూ కమలం గుర్తుకే తమ విలువైన ఓటును వేసి,తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మజ్లీస్ పార్టీ ఆరాచకాలకు,నియంత పాలనకు అడ్డుకట్ట వేయాలంటే,వచ్చే లోక్‌సభ ఏన్నికల్లో బి.జె.పి. పార్టీకి ఓటువేసి,మజ్లీస్ పార్టీని ఓడించేందుకు నడుంబిగించాలని ఆమె పిలుపునిచ్చారు. పాత బస్తీ అభివృద్ధికి ఆమడదూరంలోనే ఉందని,ఇక్కడ బస్తీల్లో నివసించే యువతకూడ ఉపాధి కరువైందని,అందుకు మజ్లీస్ పార్టీయే కారణమని ఆమె విమర్శించారు. ఈ పాదయాత్రలో గోషామహల్ నియోజకవర్గం పార్టీ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశోక్ లీలాండ్ వాహనాన్ని దొంగిలించిన నిందితుడిని అరెస్టు చేసిన సి.సి.ఎస్. పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర సి.సి.ఎస్. స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్ పోలీసులు ఇటీవల సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 10లక్షల విలువైన ఆశోక్ లీలాంద్ వాహనాన్ని దొంగిలించిన నిందితుడిని అరెస్టుచేసి,వాహనాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు సి.సి.ఎస్. డి.సి.పి. తెలిపారు. నాందేడ్ ముఖేడ్ తాలూకా బెన్నం గ్రామానికి చెందిన హోన్‌మనే రాజు (23) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్కు చేసిన ఆశోక్ లీలాండ్ వాహనాన్ని దొంగిలించి తప్పించుకుని తిరుగుతున్నారు. వాహనం యాజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ పోలీసులు రంగంలోకి దిగి,నిందితుని పట్టుకుని,వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో సి.సి.ఎస్.–9 ఏ.సి.పి. జి. వెంకటేశ్వర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ డి. బిక్షపతి, హెచ్.సి.లు మహ్మద్ జియా, శ్రీశైలం, పి.సి.లు విక్రమ్,రవి, ఇమ్రాన్,నరేష్‌బాబు, శ్రీనివాస్,ప్రవీణ్‌కుమార్, రఘు,మజ్హార్,ఫసీ,షాబాజ్‌లు పాల్గొన్నారు.

## గంజాయి చాక్లెట్లను సరఫరా చేస్తున్న నిందితుడిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహ్మద్ మాజీద్ అనే నిందితుడు గంజాయిని చాక్లెట్లలోకల్పి రహస్యంగా ప్యాకెట్లను అక్రమంగా తెలిసిన వారికి అధిక ధరకు అమ్ముతున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, వలపన్ని నిందితుడిని పట్టుకుని విచారణ నిమిత్తం కంచన్‌బాగ్ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు,హెచ్ఎన్.ఈడబ్ల్యు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇన్‌స్పెక్టర్లు డి. వెంకట్‌రెడ్డి,కె.శ్రీనివాస్,జి.ఎస్. డేనియల్,జి. శేఖర్‌రెడ్డి,ఎస్.ఐ.లు ఎస్.కె.కవిఉద్దీన్,పి. సాయిరామ్,పి.సి.లు కె.నయన్,కె.దుర్గాప్రసాద్,బి. సుభ్‌కాంత్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## కీర్తనకు సత్కారం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నల్లకుంట శ్రీ శృాఎంగేరి శంకర్ మఠంశ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతీయ కూచిపూడి నృాఎత్య ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కీర్తన ( బెంగుళూరు) ఆనంద నర్తన గణపతి,జయదేవ్ అష్టపదులు,బృాఎందావన నిలయే, రంజని నిరంజని,రుక్మిణి ప్రవేశ దరువు నృాఎత్యలను అద్భుతంగా నర్తించి ప్రశంసలు అందుకున్నారు.కీర్తన ఆధ్వర్యంలో ఆమె శిష్యురాళ్లు శాన్వి,తేజస్విని,వాన్య,ఖ్యాతిపార్వతి వల్లభ ,అష్టపదులను చక్కగా అభినయించి.పలు నృాఎత్యలను కన్నుల పండువగా ప్రదర్శించారు. శ్రీ శృాఎంగేరి శంకర్ మఠం కార్యనిర్వహణా అధికారి కృాఎష్ణారావు సౌజన్యంతో జరిగిన కార్యక్రమము లో ప్రముఖ పాత్రికేయులు గుండు వల్లీశ్వర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా,.యువ కళ వాహిని అధ్యక్షులు లంకా లక్ష్మి నారాయణ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆత్మీయ అతిధిగా తరంగిణి మ్యూజిక్ ఎండ్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పద్మజా విశ్వాస్ పాల్గొని కళాకారులకు జ్ఞాపికలు,ప్రశంసా పత్రాలు అందచేశారు.సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రజలంతా కొండా వెంటే – కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే ఉంటారన్నారు ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హోటల్ దస్ పల్ల లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిత్యం ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడని అన్నారు. చేవెళ్ల ప్రాంతంలోని ప్రజలంతా తమ తమ పార్టీలను పక్కనపెట్టి వ్యక్తిగతంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతునిస్తున్నారని చెప్పారు. మే 13న జరగనున్న ఎన్నికలో అర్బన్ ప్రాంత ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొనాలని కొండా సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు, ఐటీ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం హయాంలో మెదక్ కు 100 సీట్ల మెడికల్ కాలేజీని మంజూరు

**కాంగ్రెస్ ప్రభుత్వం 50 సీట్లకి మెడికల్ కాలేజీని కుదించారు.**
**అభివృద్ధిని అడ్డుకున్నట్లే : మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.మరో 50 సీట్లతో కొడంగల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ కాలేజీని ప్రారంభించడం బాధాకరమని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు ఎంతో తీవ్ర నష్టం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ప్రజలకు నష్టం తెచ్చింది అన్నారు.పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏమి చేయలేదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించలేకపోయింది అన్నారు.జన్ ధన్ ఖాతా ద్వారా అక్క చెల్లెళ్లకు 15 లక్షలు ఇస్తామని మాట తప్పారు.గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచుకుంటూ సామాన్య ప్రజల నడ్డివిరిచరు అని పేర్కొన్నారు..దుబ్బాకలో అనేక హామీలు ఇచ్చి ఓటమిపాలైన రఘునందన్ ను మెదక్ బిజెపి అభ్యర్థిగా ఉంచారు. ఇక్కడ ప్రజలను అతన్ని ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ముందుకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలిపించాలని కార్యకర్తలకు ప్రజలకు సూచించారు. వెంకట్రామిరెడ్డి మంచి చదువుకున్న వ్యక్తి అని అన్నారు. కాంగ్రెస్ ను బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6గారెంటీలను అమలు చేయలేకపోయారు ప్రజలను మోసం చేశారని అన్నారు. ఏడుపాయల దేవస్థానం కు గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 100 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేశారు, ఆ నిధులు ఏమయ్యాయి అని స్థానిక ఎమ్మెల్యే ను ప్రశ్నించారు.అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ.

కాంగ్రెస్ వచ్చింది ప్రజలకు కష్టాలు తెచ్చింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గారెంటీలను 420 హామీలను అమలు చేయడంలో విఫలమయిందని అన్నారు. అదేవిధంగా డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని మాట తప్పారు, రైతు భరోసా పెంచుతామన్నారు పెంచలేరు. కెసిఆర్ హయాంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించి కెసిఆర్ బి ఫాం ఇచ్చి బలపర్చిన వెంకట్రాం రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణ రెడ్డి,మామిళ్ళ ఆంజనేయులు జయరాజ్,కిషోర్, బట్టి. లలిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతం తగిలి గుర్రం మృతి



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బల్కం చేలుక తాండకు చెందిన మూడు మారోని భాయి భర్త విట్టల్ చెందిన గుర్రము రోజు లాగానే గడ్డి మేస్తుండగా ఎల్టిలైన్ తగిలి మరణించింది దీంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు దీంతో తాండవాసులు విషయం తెలుసుకుని వెటర్నరీ డాక్టర్ ను సమాచారం ఇచ్చి డాక్టర్ వచ్చి పరిశీలించి అలానే లైన్మెన్ కిషన్ కు సమాచారం ఇచ్చారు వారు కూడా వచ్చి పరిశీలించి మా పై ఉన్నఅధికారులతో మాట్లాడుతామని యజమానికి చెప్పారు దీంతో కుటుంబ సభ్యులు మాకు తగిన న్యాయం జరగాలని వారిని కోరుతూ సుమారు దాని విలువ 70000 ఉంటుందని అంచనా వేశారు దీంట్లో పంచాయతీ సెక్రెటరీ బాలు తండావాసులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షుని అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు వడ్లూరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకు ఓటేసి రఘునందన్ రావు ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. బడుగు బలహీనర్గాల సంక్షేమం కోసం మోడీ చేసిన సేవలను కొనియాడారు.బీజేపీ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు అనవసరం రాద్ధాంతాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కనకరాజు, వడ్లూరి చంద్రశేఖర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు...

# లద్నూర్‌లో ఘనంగా దుర్గమ్మ పండుగ ఉత్సవాలు



మద్దూర్/మేజన్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో శనివారం దుర్గమ్మ పండుగ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం డప్పు చప్పుళ్ళు శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా దుర్గమ్మ ఆలయం వరకు వెళ్లి అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించారు. గ్రామస్తులు దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, దుర్గమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అన్నోజు కనకాచారి, ప్రధాన కార్యదర్శి ఇర్రి భూపాల్ రెడ్డి, సలహాదారులు బోడగం మహేందర్ రెడ్డి, అబ్బర్ల వెంకట నరసయ్య, దండు సోమన్న, కమిటీ సభ్యులు, భాస్కర్, స్వామి, మనోజ్, రమేష్, రవి రాజు, బాలమల్లు, చంద్రమోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ నుంచి బిజెపి నాయకులు కాంగ్రెస్ కి చేరికలు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు**
**మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కాంగ్రెస్ లో చేరికలు**



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ రాముని, వీర్ కుమార్ గౌడ్, మరియు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్లు అల్లాపురం సిద్ధిరాములు. బొల్లు వెంకటేష్ గార్లు. డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు వీరిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ . పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, యూత్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, మామిండ్ల కృష్ణ కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ దావకానకు తరలిస్తున్న క్రమంలో అంబులెన్స్ లో ప్రసవించిన సంఘటన దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోతిరెడ్డి శ్వేత అనే గర్భిణీ కి ప్రీతి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ లో చేర్యాల సర్కారు దావకానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే అంబులెన్స్ లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో తల్లి బిడ్డలను 108 ఈఎంటి రమేష్, పైలట్ యాదయ్యలు,అంబులెన్స్ లో చేర్యాల దవాఖానకు సురక్షితంగా తీసుకెళ్లారు.

# కంగ్టిలో... కుస్తీ పోటీలు



కంగ్టి మేజర్ న్యూస్ : కుస్తీ పోటీలో పాల్గొన్న వారు ప్రథమ బహుమతి మహరాష్ట్ర కు చెందిన వారికి రూ. 5 వేలు, రూ. 3వేలు మహరాష్ట్ర కు చెందిన మన యోదులకు బహుమతులు కంగ్టి గ్రామ పెద్దలు అందజేయడం జరిగింది. మండల కేంద్రమైన కంగ్టి గ్రామంలో శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవాలలో భాగంగా మీయందులకు కుస్తీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కుస్తీ పోటీలకు మహరాష్ట్ర కు చెందిన మలయోదులు పాల్గొని, ముఖ్యంగా మహిళలు కూడా కుస్తీ పోటీలో పాల్గొన్నారు. గణ చరిత్ర